క్లుప్తంగా

ఎస్‌ఐగా రమాదేవి

బల్మూర్: మండల ఎస్‌ఐగా రమాదేవి మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఎస్‌ఐ గురుస్వామి వారం రోజుల కిందట తాడూరుకు బదిలీ కాగా నాగర్‌కర్నూల్ -2 ఎస్‌ఐగా విధులు నిర్వర్తిస్తున్న రమాదేవి బదిలీపై మండలానికి వచ్చారు.

ఎంఈఓలకు సన్మానం

తాడూరు: మండల విద్యాధికారిగా విధులు నిర్వహించిన భాస్కర్‌రెడ్డి బదిలీ అయ్యారు. ఈ మేరకు మంగళవారం మండల కేంద్రంలో సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. బదిలీ అయిన ఎంఈఓతో పాటు కొత్తగా ఎంఈఓగా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాస్‌రెడ్డిని సన్మానించారు. ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు గోవింద్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, చంద్రయ్య, అనీల్‌రెడ్డి, ఆంజనేయులు పాల్గొన్నారు.

ఎస్పీకి ఫిర్యాదు

తాడూరు: మత్తు పానీయాలను తీసుకోవడం వల్ల కలిగే నష్టాలను గ్రామీణ యువతకు అవగాహన కల్పించాలని ఇంటర్‌నేషనల్ హ్యూమెన్‌రైట్స్ జిల్లా అధ్యక్షుడు శార్వాచారి, ఉపాధ్యక్షులు కొత్త బాలు ఆధ్వర్యంలో మంగళవారం ఎస్పీ రఘునాథ్ వైభవ్‌గైక్వాడ్‌కు వినతి పత్రం అందజేశారు. అదేవిధంగా పంటల కొనుగోలులో దళారులు అధికం అయ్యారని, ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలు స్కూల్ బస్సులలో పరిమితికి మించి చిన్నారులను ఎక్కించుకుంటున్నారని ఎస్పీ దృష్టికి తీసుకెళ్లారు. నాయకులు పర్వతాలు ఉన్నారు.

విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు

అచ్చంపేటరూరల్: పట్టణంలోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో మంగళవారం లయన్స్‌క్లబ్ ఆఫ్ అచ్చంపేట ఆధ్వర్యంలో చిన్నారి విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. పీస్ పోస్టర్ కాంపిటీషన్‌లో 20 పాఠశాలలకు చెందిన 60 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. నవంబర్ 3న నారాయణపేటలో జిల్లా స్థాయి పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. మోక్తాల వెంకటేష్, సెక్రెటరీ పోల శ్రీనివాస్, కోశాధికారి శివశంకర్, జోన్ చైర్మన్ శివ్వా శ్రీనివాసులు, నర్సింహరావు, విజయ్‌కుమార్, బాలాజీ, యూఎల్ చారి, రమేష్, నరేష్, వినోద్ పాల్గొన్నారు.

క్షుద్రపూజల కలకలం

నాగర్‌కర్నూల్ క్రైం: జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో గుర్తుతెలియని వ్యక్తులు క్షుద్రపూజలు చేసిన ఆనవాళ్లు ఉండటంతో స్థానికులు భయాందోళనక గురయ్యారు. మంగళవారం ఉదయం వాకింగ్ కోసం వచ్చిన వాకర్స్‌కు కుంకుమ, పసుపుతో కూడిన పూజలు చేసినట్లు కన్పించాయి. క్షుద్రపూజలకు పాల్పడిన వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

పంచాయతీ కార్మికుడికి నివాళి

పెద్దకొత్తపల్లి: మండలంలోని సాతాపూర్ గ్రామానికి చెందిన గ్రామ పంచాయతీ కార్మికుడు శ్రీనివాసులు సోమవారం రాత్రి విద్యుదాఘాతంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు దశరథం, జిల్లా సహాయ కార్యదర్శి ఈశ్వర్‌లు మంగళవారం సాతాపూర్‌కు వెళ్లి కార్మికుడి మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

రెండు బైక్‌లు ఢీ: ఇద్దరికి గాయాలు

వెల్దండ: మండలంలోని కొట్రలో మూలమలుపువద్ద మంగళవారం ఎదురెదురుగా రెండు బైక్‌లు ఢీకొని ఇద్దరికి గాయాలైన ఘటన చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం గ్రామానికి చెందిన భూత్కురి రవీందర్ ద్విచక్రవాహనపై కల్వకుర్తి వైపు వెళ్తుండగా కల్వకుర్తికి చెందిన పెద్దులు ద్విచక్రవాహనంపై కొట్రకు వస్తున్నారు. గ్రామంలోని కోళ్లఫారాల సమీపంలో రెండుబైక్‌లో ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో రవీందర్‌కు తీవ్ర గాయాలు కావడంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాదు తరలించారు. గాయపడిన పెద్దులును కల్వకుర్తి ఆస్పత్రికి తీసుకెళ్లారు.

విద్యుదాఘాతంతో మాజీ సర్పంచ్ మృతి

వంగూరు: మండలం మిట్టసదగోడు మాజీ సర్పంచ్ సురేందర్(42) సోమవారం రాత్రి విద్యుదాఘాతంతో మృతిచెందాడు. స్థానికుల వివరాల ప్రకారం హైదరాబాద్‌లో లిఫ్ట్ రిపేర్ చేస్తుండగా అకస్మాత్తుగా విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందాడు. హైదరాబాద్ నుంచి మృతదేహాన్ని మంగళవారం మిట్టసదగోడు గ్రామానికి తీసుకొచ్చారు.

ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం

నాగర్‌కర్నూల్‌రూరల్: పట్టణంలో ఏఐటీయూసీ 105వ ఆవిర్భావ దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. ఆ సంఘం జిల్లా కార్యదర్శి మారేడు శివశంకర్ మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం నిరంతరం పోరాడుతామన్నారు. జీవన్, కృష్ణ, బాలయ్య పాల్గొన్నారు.

ఉన్నత విద్యకు దూరం చేయొద్దు

నాగర్‌కర్నూల్: పేద విద్యార్థులను ఉన్నత విద్యకు దూరం చేయొద్దని ఏబీవీపీ నాగర్‌కర్నూలు జిల్లా కన్వీనర్ శివశంకర్‌గౌడ్ కోరారు. మంగళవారం విద్యార్థులతో కలిసి జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న రూ.7500 కోట్ల స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్ పూర్తిచేసిన వేల మంది విద్యార్థులకు కళాశాల యాజమాన్యాలు విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని దుయ్యబట్టారు. ప్రభుత్వం కనీసం పట్టించుకోకపోవడం సిగ్గుచేటన్నారు. నిధులను విడుదల చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో విభాగ కన్వీనర్ నరేష్ తేజ, నగర కార్యదర్శి బంగారు బాబు, శివకుమార్, శివ సన్నీ, శేఖర్, రమేష్, ఉదయ్, ప్రసాద్, శాంతన్, ప్రశాంత్, మధు లోకేష్, నాని, హరిహరన్, శివ తదితరులు పాల్గొన్నారు.



నాగర్‌కర్నూల్‌లో ధర్నా చేస్తున్న ఏబీవీపీ నాయకులు, విద్యార్థులు

ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో దీక్షలు

నాగర్‌కర్నూల్‌రూరల్: రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు పెండింగ్ స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో మంగళవారం పాత కలెక్టరేట్ భవనం వద్ద రిలే నిరహర దీక్షలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా కార్యదర్శి తారాసింగ్ మాట్లాడుతూ స్కాలర్‌షిప్ విడుదల చేయకపోవడంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులు కళాశాల చదువులకు దూరం అవుతున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు రాజేష్, కార్తీక్, జమాలోద్దీన్, సుధాకర్, రాంచందర్, భగత్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.



దీక్షలో కూర్చున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

కాంగ్రెస్‌తోనే యువతకు ఉపాధి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్‌రెడ్డి

నాగర్‌కర్నూల్: కాంగ్రెస్‌తోనే యువతకు ఉపాధి సాధ్యమని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్‌రెడ్డి అన్నారు. మంగళవారం తేజ కన్వెన్షన్‌లో నిర్వహించిన సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమల ఏర్పాటుపై నిర్వహిస్తున్న అవగాహన సదస్సుకు బ్యాంకర్లతో పాటు అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్‌రెడ్డి మాట్లాడుతూ ఎంపీ మల్లు రవి ఆధ్వర్యంలో పార్లమెంటు పరిధిలోని ఏడు నియోజకవర్గాలలో యువతకు పెద్ద ఎత్తున ఉపాధి కల్పించేందుకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతున్నామన్నారు. యువత చెడు మార్గంలో పయనించకుండా వ్యాపారాలపై దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో నిరుద్యోగులు, నాయకులు ఉన్నారు.

చట్టసభలో బీసీ రిజర్వేషన్లు కల్పించాలి

అచ్చంపేట రూరల్: చట్టసభల్లో బీసీ రిజర్వేషన్ కల్పించాలని బీసీ కులాల ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎంఎం గౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం అచ్చంపేటలో బీసీ కులాల ఫెడరేషన్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎం గౌడ్ మాట్లాడుతూ... కుల జనగణలతో బీసీ కులాల జనాభా దామాషా ప్రకారం చట్టసభలలో రిజర్వేషన్లు కల్పించాలన్నారు.

ఘనంగా ఆయుర్వేద దినోత్సవం

అచ్చంపేట రూరల్: మండలంలోని ఐనోల్, సిద్దాపూర్ సెక్టార్ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో మంగళవారం 9వ ఆయుర్వేద దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ భూపాల్, ఏసీడీపీఓ కమల, విజ్ఞాన్, ప్రదీప్, అనిత, స్వర్ణలత, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

డాక్టరేట్‌పై హర్షం

తాడూరు: మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో హిందీపండిత్‌గా విధులు నిర్వహించిన వై శారదకు మంగళవారం డాక్టరేట్ దక్కింది. ఓయూ ఆర్ట్స్ కాలేజీ హిందీ విభాగం నుంచి హిందూ వశిష్టకే కావ్యోగ్నే సంవేధన ఔర్ ఫిల్స్ అనే అంశంపై ప్రొఫెసర్ విజయ్‌కుమార్ జాదవ్ పర్యవేక్షణలో ఆమె పరిశోధన చేశారు. ఈ మేరకు ఆమె సేవలను గుర్తించి డాక్టరేట్ ప్రకటించారు. ఈ మేరకు హైదరాబాద్‌లో డాక్టరేట్ అందుకొని మండల కేంద్రానికి రావడంతో పూర్వ విద్యార్థులు మల్లేష్, రమేష్, రాజులు ఆమెకు శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు.

రూ. లక్ష విరాళం

మన్ననూర్: అచ్చంపేట పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప దేవాలయ నిర్మాణానికి విశ్వహిందు పరిషత్ నాగర్‌కర్నూల్ జిల్లా ఉపాధ్యక్షుడు సీనియర్ అయ్యప్ప గురుస్వామి సంబు వెంకటరమణ ఉమామహేశ్వర ఆలయం డైరెక్టర్ సంబు శోభ దంపతులు రూ. లక్ష విరాళంగా అందజేశారు. మంగళవారం తన స్వగృహం మన్ననూర్‌లో ఆలయం నిర్మాణ కర్తలు అయ్యప్ప గురుస్వాములు మహేష్ చారి, ప్రమోద్, ప్రసాద్‌లకు ఇందుకు సంబంధించిన చెక్కును అందజేశారు.

తాండ్రను సందర్శించిన గద్దర్ కుమార్తె

కల్వకుర్తిరూరల్: మండలంలోని తాండ్రలో మంగళవారం రాత్రి 7 గంటల ప్రాంతంలో దివంగత గద్దర్ కుమార్తె వెన్నెల సందర్శించారు. అనంతరం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాయితీ విజయ్‌కుమార్‌రెడ్డి ఇంటికి వెళ్లి పలు విషయాలపై చర్చించారు.

వివరాల నమోదులో నిర్లక్ష్యం వహించొద్దు



బిజినేపల్లి: గామాల్లో ఆయా ఆరోగ్య పథకాల డాటా నమోదు వివరాలను స్పష్టంగా, ఖచ్చితమైన వివరాలు నమోదు చేయాలని, నిర్లక్ష్యం వహించొద్దని లట్టుపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి డా.బి.ఆలోచన అన్నారు. మంగళవారం లట్టుపల్లి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో పని చేసే ఆశా కార్యకర్తలకు డాటా నమోదు రికార్డులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆశా నోడల్ పర్సన్ బాలమణి, డా. మేఘనా రెడ్డి, సిబ్బంది యాదగిరి, సలీం, నాగేష్, ఆరోగ్య కార్యకర్తలు, ఆశాలు పాల్గొన్నారు.

సెల్‌ఫోన్లు అందజేత

ఉప్పునుంతల: ఏడాది కిందట సెల్‌ఫోన్లు పోగొట్టుకోవడంతో బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని విచారణ ప్రారంభించి మొత్తం మూడు సెల్‌ఫోన్లను రికవరీ చేశారు. బాధితులకు మంగళవారం ఎస్‌ఐ వెంకట్‌రెడ్డి సెల్‌ఫోన్లను అందజేశారు. బాధితులు ఉపాధ్యాయుడు బస్వయ్య, పిరట్వానిపల్లికి చెందిన లింగేష్ యాదవ్, ఉప్పునుంతల మండల కేంద్రానికి చెందిన బర్ల భాస్కర్‌కు సెల్‌ఫోన్లు అందజేయడంతో వారు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఉనికి కోసమే బీఆర్‌ఎస్ నాయకుల ఆరాటం

పెంట్లవెల్లి: ఉనికి కోసమే బీఆర్‌ఎస్ నాయకులు ఆరాటపడుతున్నారని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు విమర్శించారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం నియంత ధోరణిలో పాలన కొనసాగించిందని ఆరోపించారు. ప్రజా పాలనలో రైతు సంక్షేమానికి కాంగ్రెస్ కట్టుబడి ఉందన్నారు. రామన్‌గౌడ్, గోవింద్‌గౌడ్, భీం రెడ్డి, గోపాల్, కబీర్, శ్రీనివాసులు, నాగిరెడ్డి, నర్సింహనాయుడు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి



కల్వకుర్తి టౌన్: మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తానని మున్సిపల్ చైర్మన్ సత్యం అన్నారు. మంగళవారం రూ.22 లక్షల వ్యయంతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. మున్సిపాలిటీని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు అందరు సహకరించాలని కోరారు. కాంట్రాక్టర్లు పనులను పూర్తి నాణ్యతతో చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షాహెద్, కౌన్సిలర్ రాచోటి శ్రీశైలం, పీఏసీఎస్ చైర్మన్ జనార్దన్ రెడ్డి, కాలనీవాసులు పాల్గొన్నారు.

విద్యారంగంపై ప్రభుత్వం నిర్లక్ష్యం

చారకొండ: విద్యారంగంపై ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని ధర్మసమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సాయి మహరాజ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డీఎస్పీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ మహరాజ్, ఉపాధ్యక్షుడు వెంకటేష్, కార్యదర్శి మల్లేష్ తదితరులు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు

వెల్దండ: మండలంలోని గుండాల గ్రామానికి చెందిన ఎనుముల గోపాల్ మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. వ్యక్తిగత పనిమీద తలకొండ పల్లి మండలం జూలపల్లి గ్రామానికి వెళ్లి తిరిగి స్వగ్రామానికి ద్విచక్రవాహనం వస్తున్నాడు. మార్గమధ్యంలో దొంగరోడ్డులోని కేస్లీతండా సమీపంలో ఎదురుగా వస్తున్న గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. అంబులెన్స్‌లో చికిత్స నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం హైదరాబాదు తరలించారు.

నియామక పత్రం అందజేసిన మంత్రి

తెలకపల్లి: మండల కేంద్రానికి చెందిన మామిళ్లపల్లి రామకృష్ణ కుమారుడు శ్రీకాంత్ భారత్ హెవీ ఎలక్ట్రికల్ లిమిటెడ్ సంస్థలో అసిస్టెంట్ ఇంజనీయర్‌గా ఉద్యోగం సాధించాడు. ఈ మేరకు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మంగళవారం హైదరాబాద్‌లో నియామక పత్రాన్ని అందజేశారు.

క్రీడలతో ఉజ్వల భవిష్యత్

పెద్దకొత్తపల్లి: క్రీడలతో ఉజ్వల భవిష్యత్ ఉంటుందని స్కూల్ గేమ్ ఫెడరేషన్ కార్యదర్శి పాండు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో అండర్-17 జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. క్రీడల్లో గెలుపు, ఓటములను సహజమని విద్యార్థులు సమానంగా స్వీకరించాలని సూచించారు. మొత్తం ఎనిమిది జట్లు పాల్గొన్నాయి. పీఈటీలు, క్రీడాకారులు ఉన్నారు.

కాజ్‌వేపై రాకపోకలు పునరుద్ధరణ

ఉప్పునుంతల: మండలంలోని మొల్గర వద్ద దుందుబీ వాగులో వరదనీటి తాకిడికి కాజ్‌వే రోడ్డు తెగిపోవడంతో నెల రోజుల నుంచి వాహనాల రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. దీంతో ఉప్పునుంతల, వంగూరు మండలాలకు ఆ ప్రాంతంలో రవాణా సౌకర్యం లేక పరిసర గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ప్రత్యేక శ్రద్ధతీసుకొని మంగళవారం తాత్కాలికంగా కాజ్‌వే రోడ్డు తెగిన చోట మట్టిని పోయించి వాహనాల రాకపోకల పునరుద్ధణకు చర్యలు తీసుకున్నారు. అచ్చంపేట నుంచి ఈ మార్గంలో కల్వకుర్తి వెళ్లే షటిల్ బస్సును తిరిగి పునరుద్ధరించారు.

నిబంధనలు పాటించాలి

అచ్చంపేట రూరల్: బాణాసంచా విక్రయదారులు తప్పనిసరిగా అగ్నిమాపకశాఖ సూచించిన నియమ నిబంధనలను పాటించాలని అగ్నిమాపకశాఖ అధికారి శంకర్‌గౌడ్ సూచించారు. మంగళవారం పట్టణంలోని బాణసంచా దుకాణాల వద్ద విక్రయదారులకు అగ్ని ప్రమదాలు- నివారణపై అవగాహన కల్పించారు. దుకాణానికి దుకాణానికి మధ్య సూచించిన దూరం తప్పనిసరిగా ఉండాలన్నారు. కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

వర్గీకరణ తర్వాతే ఉద్యోగ నియామకాలు చేపట్టాలి

నాగర్‌కర్నూల్‌రూరల్: వర్గీకరణ తర్వాతే ఉద్యోగ నియామకాలు చేపట్టాలని ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి కోళ్ల శివ డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలో గూట విజయ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అసెంబ్లీలో ముఖ్యమంత్రి ఇచ్చిన మాట ప్రకారం ఎస్సీ వర్గీకరణ అమలులోకి తీసుకువచ్చి ఉద్యోగ నియమకాలు చేపట్టాలన్నారు. నవంబర్ 7న ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలోని చంద్రగార్డెన్‌లో జరిగే సమావేశానికి మందకృష్ణ మాదిగ పాల్గొంటారని మాదిగలు, ఉపకులాలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి టైగర్ జంగయ్య, విద్యార్థి సమైక్య రాష్ట్ర అధ్యక్షుడు సంధ్యాకార్తీక్, మాదిగ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు కావలి కృష్ణ, పార్లమెంట్ బీఎంపీ నాయకులు గడ్డం విజయ్, నాయకులు వెంకటస్వామి, రాములు, కిరణ్, యాకూబ్, నరేందర్ పాల్గొన్నారు.

వాటర్‌ప్లాంట్ ఏర్పాటు



కొల్లాపూర్: పట్టణంలోని ఆర్‌ఐడీ ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతో రూ.2.50 లక్షల వ్యయంతో ఆర్‌ఓ వాటర్‌ప్లాంట్ ఏర్పాటు చేశారు. ఈ మేరకు మంగళవారం మున్సిపల్ చైర్‌పర్సన్ మేకల రమ్యనాగరాజు ప్రారంభించారు. వైస్ చైర్‌పర్సన్ మహిమూదాబేగం, కౌన్సిలర్ మేకల శిరీషయాదవ్, నాయకులు ఖాదర్‌పాషా, కిరణ్‌యాదవ్ ఉన్నారు.

ఆర్‌ఐడీ ఉత్సవాలను విజయవంతం చేయండి

కొల్లాపూర్: పట్టణంలో నవంబర్ 27 నుంచి 29 వతేదీ వరకు నిర్వహించే ఆర్‌ఐడీ పాఠశాల ఉత్సవాలను విజయవంతం చేయాలని మంత్రి జూపల్లి కృష్ణారావు సోదరుడు జగన్మోహన్‌రావు కోరారు. మంగళవారం ఆయన ఆర్‌ఐడీ పాఠశాల పూర్వవిద్యార్థుల వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు కటికనేని సాయిప్రసాద్‌రావుతో కలిసి విలేకరులతో మాట్లాడారు. పాఠశాల ఏర్పాటు చేసి 94 సంవత్సరాలు అవుతోందని, ఇక్కడ చదువుకున్న వారిని ఆహ్వానించి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

యువకుడి మృతిపై అనుమానాలు ఎన్నో?

బల్మూర్: మండలంలోని కొండనాగులలో సోమవారం రాత్రి కల్లు దుకాణం ఎదుట కమ్మరి అనీల్(20)) కిందపడి మృతిచెందిన విషయం విధితమే. మొదట కల్తీకల్లు తాగి యువకుడు మృతిచెందినట్లు బాధిత కుటుంబసభ్యులు ఆరోపించారు. మంగళవారం కల్లు నిర్వాహకుడితో కుటుంబసభ్యులు, గ్రామపెద్దలు చర్చించడంపై అనుమానాలకు తావిస్తోంది. కడుపునొప్పితో బాధపడుతూ తన కుమారుడు మృతి చెందాడని అనిల్ తండ్రి ధన్‌రాజ్ మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేయడం గమనార్హం. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబసభ్యులకు అందజేశారు.

కాలయాపన తగదు

నాగర్‌కర్నూల్‌రూరల్: సర్వేల పేరుతో ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో కాలయాపన చేయడం తగదని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆర్ వెంకటరాములు అన్నారు. మంగళవారం స్థానిక పట్టణంలోని సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించిన వ్యవసాయ కార్మిక సంఘం సమావేశంలో పాల్గొని మాట్లాడారు.

తహసీల్దార్‌కు వినతి

తాడూరు: పెండింగ్ బిల్లులు చెల్లించాలంటూ తపస్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ కిరణ్మయికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తపస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ఈకుబేర్‌లోని పెండింగ్ బిల్లులతోపాటు 5 డీఏలను విడుదల చేయాలని కోరారు. తపస్ ఉపాధ్యాయ సంఘం నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మత్స్యకారులు ఆర్థికంగా ఎదగాలి

లింగాల: మత్స్యకారులు ఆర్థికంగా ఎదగాలని మత్స్య సహకార సంఘం గ్రామ అధ్యక్షుడు సైదులు అన్నారు. మండలంలోని అప్పాయపల్లి గ్రామ పంచాయతీకి మంగళవారం 1,12,500 చేప పిల్లలను సరఫరా చేసింది. ఈ మేరకు మత్స్య సహకార సంఘం గ్రామ అధ్యక్షుడు సైదులు మత్స్యకారులకు చేపపిల్లలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు సలేశ్వరం, జిల్లా మత్స్యశాఖ అధికారి రజనీ, సంఘం సభ్యులు శ్రీకాంత్, రాహుల్, సైదులు, వెంకటేష్ పాల్గొన్నారు.

20 గొర్రెల అపహరణ

ఉప్పునుంతల: మండల కేంద్రంలోని వేంకటేశ్వర కాలనీలో సోమవారం రాత్రి సోనమోని గణేష్ యాదవ్‌కు చెందిన 20 గొర్రెలు చోరీ అయ్యాయి. కాలనీలోని ఇళ్ల పక్కనే యాదవులు కొన్నేళ్ల కిందట గొర్రెల పాకలను ఏర్పాటు చేసుకున్నారు. మంగళవారం ఉదయం గణేష్‌యాదవ్ గొర్రెల పాక వద్దకు వెళ్లగా గొర్రెలు అపహరణకు గురైనట్లు గుర్తించాడు. వాటి విలువ దాదాపుగా రూ.2.50 లక్షలు విలువ ఉంటుందని తెలిపాడు. గొర్రెల చోరీపై పోలీసులకు ఫిర్యాదు చేశాడు. గత రెండు నెలల కిందట మండల కేంద్రంలోనే మెకానిక్ సైదులు ఇంటి ముందు ఉంచిన వ్యవసాయ మోటార్లను దొంగలు బులేరో వాహనంలో ఎత్తుకెళ్లారు. వాటి ఆచూకీ ఇంతవరకు లభించలేదు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

కల్వకుర్తిరూరల్: పట్టణంలోని సుభాష్‌నగర్‌కు చెందిన వెంకటయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. మంగళవారం మిత్ర ఫౌండేషన్ సభ్యులు మృతుడి కుటుంబాన్ని పరామర్శించి రూ.5 వేలు ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో మిత్ర ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

వెల్దండ: మండలంలోని పెద్దాపూర్ గ్రామానికి చెందిన గుర్రం కళమ్మ అనారోగ్యంతో బాధపడుతోంది. మంగళవారం బాలాజీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బాధితురాలని పరామర్శించి రూ.4వేలు ఆర్థిక సాయం అందజేశారు. ట్రస్ట్ సభ్యులు పోలే రాజు, కృష్ణయ్య, రాజశేఖర్, మల్లయ్య, సుధాకర్, జంగయ్య, కృష్ణయ్య, తదితరులు ఉన్నారు.

నామమాత్రంగా తనిఖీలు

బిజినేపల్లి: మండలంలోని ఆయా గ్రామాల్లో ఉపాధిహామీ పథకంపై నిర్వహించిన సామాజిక తనిఖీలపై మంగళవారం మండల కేంద్రంలో జిల్లా అధికారులు సమావేశం ఏర్పాటు చేసి చర్చించారు. అవినీతిపై ఆడిట్ సిబ్బంది చదివి వినిపించారు. ఏదో వంతుగా సామాజిక తనిఖీలపై సభలు నిర్వహించడంపై పలు గ్రామాల నుంచి విమర్శలు వినిపిస్తున్నాయి. అవినీతి సొమ్ము జప్తు వివరాలు, అవినీతికి పాల్పడిన సిబ్బందిపై చర్యలు తీసుకోకపోవడంతో పలువురు ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామాల్లో కొందరు క్షేత్ర సహాయకులు, టీఏలు ఉపాధిహామీ పథకంలో పాల్పడిన అవినీతిని సాకుగా చూపి కొందరిపై అరకొర చర్యలు తీసుకోగా, మరి కొందరితో ఆర్థిక వసూళ్లకు పాల్పడ్డారనే ఆరోపణలు అధికారులపై వచ్చాయి.

యువకుల శ్రమదానం

మన్ననూర్: స్థానిక వేణుగోపాల స్వామి ఆలయ కమిటీ అధ్యక్షుడు పులిజాల శేఖర్ సమక్షంలో గ్రామానికి చెందిన పలువురు యువకులు మంగళవారం శ్రమదానం చేశారు. ఈ సందర్భంగా ఆలయం ప్రాంగణంలో పెరిగిన పిచ్చి మొక్కలు తొలగించారు. ప్రహరీకి సంబంధించిన రాళ్లను సరి చేశారు. పరిసరాలను ఊడ్చారు. కార్యక్రమంలో యువకులు మల్లేష్, వెంకటరమణ, శ్రీకాంత్, మల్లికార్జున్, రాజుతో పాటూ మహిళలుకూడా పాల్గొన్నారు.

డీఎంహెచ్‌ఓకు వినతి

నాగర్‌కర్నూల్‌రూరల్: వైద్య ఆరోగ్య శాఖలో పనిచేయని సిబ్బందిపై సమగ్ర విచారణ చేపట్టాలని కేవీపీఎస్ నాయకులు జిల్లా వైద్యాధికారి స్వరాజ్య లక్ష్మికి వినతిపత్రం ఇచ్చారు. కొంతమంది ఉద్యోగులు హైదరాబాద్, నల్గొండలో నివాసం ఉంటున్నారని వారిపై సమగ్ర విచారణ చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.